Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 26 మే 2024, పేజీలు : 3

## నీటి కోసం అడవి జంతువులు గ్రామాల్లోకి

లింగంపేట్, మే 25, సూర్య మేజర్ న్యూస్ : ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లే అడవి జంతువులు పలు గ్రామాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నాయని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం లింగంపేట్ మండలంలోని మెంగారం చింతల గుట్ట తండా, బోనాల్ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఎలుగు బంటి సంచరించిందని తాండ వాసులు పేర్కొన్నారు.వేసవిలో ఫారెస్ట్ అధికారులు సాసర్ ప్లేట్లు ఏర్పాటు చేయక, నీటి కోసం ఎలుగుబంట్లు చెరువుల్లో నీళ్లు తాగేందుకు అడవి నుండి బయటకు వచ్చి గ్రామాల పరిసారాలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అడవి సరిహద్దుల్లో ట్రెంచ్ కటింగ్ తీయక పోవడం తోనే అడవి నుండి ఎలుగు బంట్లు గ్రామాల చుట్టూ సంచరిస్తున్నాయని వారన్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే ఫారెస్ట్ అధికారులు అడవి చుట్టూ ట్రెంచ్ కటింగ్ లేదా ఫినిషింగ్ వైరు వేసి అడవి జంతువులను బయటకు రాకుండా ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపడుతూ అడవి జంతువులు నీళ్ల త్రాగేందుకు అక్కడక్కడ సాసర్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## కామారెడ్డి జిల్లా వైద్యాధికారి సస్పెండ్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 25 : కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యులపై లైంగిక వేధింపుల వ్యవహారంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ సింగ్ సస్పెన్షన్కు గురయ్యారు. రాష్ట్ర ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టియన్ జడ్జ్ సంతు సస్పెన్షన్ ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. ఆయనపై పోలీస్ స్టేషన్లో 7 కేసులు నమోదు కావడం దానికి విచారణ నివేదిక ఆధారంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు .



## ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి.

- చక్కటి ప్రణాళికతో సిద్ధమైతే ఫలితం వరిస్తుంది.
- అనుమానం వీడి ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, మే 25, సూర్య మేజర్ న్యూస్ : భయంవీడి చక్కటి ప్రణాళికతో పరీక్షలకు సిద్ధమైతే తప్పక విజయం వరిస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభ్యర్థులకు సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్-1,2,3 తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుటకు మూడు మాసాల పాటు శిక్షణ పొందుతున్న (54) మంది ఎస్సి అభ్యర్థులకు కలెక్టర్ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు సిలబస్ ను ఆకళింపు చేసుకొని అందుకనుగుణంగా స్వతహాగా నోట్స్ తయారు చేసుకోవడంతో పాటు కరంట్ అఫైర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదలతో సన్నద్ధం కావాలన్నారు. విజయాలు సాధించిన వారి స్ఫూర్తిని, ఇతరుల సహాయాన్ని తీసుకోవాలని, టెస్ట్ సిరీస్ రాస్తూ అనుభవం గడించి పరీక్షలకు హాజరు కావాలన్నారు. లక్షల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారని, నేను సాధించగలనా అన్న భయం, అనుమానం వీడి ప్రత్యేక దృష్టి పెట్టి సానుకూల దృక్పథంతో చదివితే లక్ష్యం చేరుకోగలుగుతారన్నారు. పరీక్షలు ఎంత క్లిష్టమైన సమర్థవంతగా ఎదుర్కోగలమన్న ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్ళాలన్నారు. సాధించిన ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కోవలసి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలని హితవు చెప్పారు.




ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి రజిత, సహాయ ఎస్సి అభివృద్ధి అధికారి వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, టిఎన్జీఓ అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజు పై నియంత్రణ ఏదీ?

- విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 25 : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రవేటు పాఠశాలల విద్యా హక్కు చట్టం నిబంధనలను విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల పేరుతో పాఠ్య పుస్తకాల విక్రయాల పేరుతో, అడ్మిషన్ల ఫీజు పేరుతో సామాన్య మధ్యతరగతి ప్రజల నుండి యదేచ్ఛగా దోపిడీకి పాల్పడం జరుగుతుందని ఇలాంటి పాఠశాలల పైన క్రిమినల్ కేసులో నమోదు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ఆరోపించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., దోపిడీ చేస్తున్నటువంటి పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి దీనిపై తక్షణమే స్పందించి, అలాంటి పాఠశాలల పైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం ఏ పాఠశాలకు కూడా అడ్మిషన్ ఫీజులు తీసుకోరాదని జిల్లా కేంద్రంలో కొన్ని పాఠశాలలు 5000 రూపాయల నుండి అడ్మిషన్ ఫీజు నిర్ణయించడం జరిగిందని, పాఠ్య పుస్తకాలను అధిక ఫీజులతో అమ్మడం జరుగుతుందని బయట మార్కెట్లో 1000 రూపాయల నుండి 2000 రూపాయల వరకు దొరికే పుస్తకాలను 5,000 నుండి 7000 వరకు అమ్ముడు జరుగుతుందని ఆయన అన్నారు. నర్సరీ నుండి ఎల్కేజీ యూకేజీ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థుల ఫీజును 35వేల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయతో ఇంటింటికి ప్రచారాలను కూడా నిర్వహించడం జరుగుతుందని వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న ఆయా పాఠశాలల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల ఫీజులను సంబంధించిన జీవోను విడుదల చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి పాఠశాలల పైన తల్లిదండ్రులు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.





## చెట్లు నరక వద్దు అటవీ శాఖ అధికారుల హెచ్చరిక

**రామారెడ్డి, మే 25, సూర్య మేజర్ న్యూస్ :**
చెట్లను నరికితే కేసులు నమోదు చేస్తామని అటవి శాఖ అధికారులు హెచ్చరించారు. రామారెడ్డి మండలం గిద్ద గోగుల్ తండా గ్రామాల్లో రైతులకు అటు విశాఖ అధికారులు అవగాహనలో భాగంగా మాట్లాడుతూ, మానవాళికి ఆక్సిజన్ ఎంత అవసరమో అడవిలో ఉన్న చెట్ల సంరక్షణ అంతే అవసరం అని చెప్పారు. అటవీ నుండి ఇసుకరవణ ,మొరం తవ్వకాలు ,బోరు వేయడం , జంతువులను వేటాడడం లాంటి చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లాకు 3.40 లక్షల పుస్తకాలు

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఊరట
- పంపిణీకి విద్యాశాఖ సిద్ధం........

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే25:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీకి ప్రభుత్వం ఒక సంవత్సరం ముందు నుంచే పగడ్బందీ చర్యలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2024 25 సంవత్సరానికి గాను ప్రభుత్వ పుస్తకాలను ఆయా జిల్లాలకు పంపిణీ చేసింది. కామారెడ్డి జిల్లాకు 3.40 పుస్తకాలు పంపిణీ సిద్ధంగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వ బడుల్లో ఉచిత పాఠ్య పుస్తకాల సరాపరకు యంత్రంగా కసరత్తు చేస్తుంది. ఇప్పటికే పలు పుస్తకాలను జిల్లా కేంద్రానికి పంపుతుంది లక్ష్యం 7. 57 లక్షలు కాగా ఇప్పటికే మూడు నలభై లక్షల పుస్తకాలు జిల్లాకు వచ్చాయని విద్యాశాఖ సంవత్సరం ప్రారంభం రోజున వాటిని పంపిణీ చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. నెలాఖరు నాటికి 80% పైగా జిల్లాలో తొలి విడత 4.50 లక్షల పుస్తకాలు రావాల్సి ఉంది వివిధ సబ్జెక్టుల్లో కలిపి ఇప్పటికే 40% పైగా పుస్తకాలు వచ్చాయి. ఈ నెలాఖరు వరకు 80 శాతానికి పైగా వీటిని పంపిణీ పూర్తవుతుందని అధికారులు వెల్లడించారు. జూన్ 12వ తరగతి తరగతులు ప్రారంభించే నాటికి అన్ని పుస్తకాలు అందాలని లక్ష్యంగా నిర్దేశించారు. ముద్రణలో ఆలస్యం దృష్ట్యా జూన్ నెలాఖరు వరకు పుస్తకాలను పంపిణీ చేసే అవకాశాలు




ఉన్నాయి. మండలాల వారిగా సరఫరా హైదరాబాద్ ముద్రణ కేంద్రం నుంచి వచ్చిన పుస్తకాలను జిల్లా కేంద్రంలో నిల్వ ఉంచుతున్నారు వాటిని మండలాల వారీగా సరాఫరా చేయనున్నారు వాహనాల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ కసరత్తు జరుగుతుంది జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ యజమాన్యాలలో విద్యాలయాలకు ఉచిత పాఠ్య పుస్తకాలను ఇవ్వనున్నారు. జిల్లాకు విడుదల వారీగా పుస్తకాలు రాష్ట్రం శాఖ నుంచి వస్తున్నాయి. ఈ నెలాఖరులోగా మండల కేంద్రాలకు సరఫరా చేసేందుకు చర్యలు చేపడతాం. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వనున్నాము అని డీఈవో రాజు తెలిపారు .

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న వాస్తు హోమ కార్యక్రమాలు

**బిక్కనూర్, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో వాస్తు హోమ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు శనివారం రుద్ర హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది పెద్ద బచ్చాగారి రామ్ రెడ్డి మాట్లాడుతూ వాస్తు దోష నివారణ కార్యక్రమంలో భాగంగా ఉడిపి నుండి వచ్చిన వేద బ్రాహ్మణులచే ఆలయంలో పారాయణ కార్యక్రమాలు, హోమ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతున్నాయని చెప్పారు. ఐక్యత హోమం, నవ గ్రహ హోమం తదితర కార్యక్రమాలను వేద పండితులు



నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, మహిపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బాల్యాల రేఖ సుదర్శన్, నరసింహారెడ్డి, తునికి వేణు, గంగల భూమయ్య, ఉప్పరి సాయిలు, ప్రభాకర్, బాబు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సీడ్స్ కొన్న వాటికి బిల్స్ తప్పనిసరిగా తీసుకోవాలి..!

### ఎస్సై బొజ్జ మహేష్.

**ఎల్లారెడ్డి, 25 మే, సూర్య మేజర్ న్యూస్ :**
ఎల్లారెడ్డి పట్టణంలోని సంగమేశ్వర, రాఘవేంద్ర, మణికంఠ, ఫెర్టీలేజర్ దుకాణాలపై ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ సంయుక్తంగా దాడులు చేసి రికార్డ్స్ మరియు లైసెన్స్ లు, తనిఖీ చేయడం జరిగిందనీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ రైతులు లైసెన్స్ లేని షాప్ లలో విత్తనాలు ఎరువులు క్రిమి సంహారక మందులు కొనకూడదని మరియు కొన్నవాటికి ఖచ్చితంగా బిల్స్ తీసుకోవాలని సూచించారు. నకిలి విత్తనాలు ఎరువులు క్రిమి సంహారక మందులు అమ్మినట్లైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని దుకాణదారులను హెచ్చరించారు.





### వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ పోలీసుల సహకారంతో

## ఫర్టిలైజర్ షాపులపై దాడులు.!

**ఎల్లారెడ్డి, 25 మే, సూర్య మేజర్ న్యూస్ :**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి లోని ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహిం చామని ఎల్లారెడ్డి వ్యవసాయ ఇంచార్జ్ అధికారి, అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి లో రాఘవేంద్ర ఫర్టిలైజర్స్, సంగమేశ్వర ఫర్టిలైజర్స్, మణికంఠ ట్రేడర్స్ లలో తనిఖీలు నిర్వహించి రైతులకు విక్రయిస్తున్న విత్తనాల వివరాలను రిజిస్టర్లను తనిఖీలు చేశారు. వారి వద్ద లైసెన్స్ లు రెన్యువల్ ఉన్నాయో లేవో అని కూడా తనిఖీ చేశారు. ఎవరైనా నకిలీ



విత్తనాలను విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏవో అనిల్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఎల్లారెడ్డి ఎస్ఐ బోజ్జ మహేష్, పోలీస్ సిబ్బంది ఎల్లారెడ్డి అగ్రికల్చర్ ఏఈవోలు రాజా గౌడ్, ముఖిత్, రవీందర్ లు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి: అదనపు కలెక్టర్

**సదాశివనగర్ మే 25 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు పూర్తి చేయాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని తిర్మన్ పల్లి గ్రామపంచాయతీ లను సందర్శించి పల్లె ప్రకృతి వనం, క్రిమిటోరియం, కంపోస్ట్ షెడ్, నర్సరీ, మినీ బిపిపివి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సంతోష్ కుమార్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీవో



సురేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మారుతీ, మండల విద్యా వనరుల అధికారి యోసఫ్, ఏపీఎం రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మాధవిలత, నరేష్ , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులు వేగవంతం

## ♦ ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 25 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పాఠశాలలో ప్రహరీ గోడ తో పాటు తాగునీటి సౌకర్యం విద్యార్థిని విద్యార్థులకు మరుగుదొడ్లు ఆటస్థలం పలు రకాల ఆటలకు సంబంధించిన విద్యుత్ సౌకర్యం పాఠశాలకు ప్రధానంగా కిటికీలు తలుపులు బ్లాక్ బోర్డ్ పాఠశాలల స్లాబ్ లో వర్షాకాలంలో ఉరవకుండ ఫ్లోరింగ్ పై పెచ్చులు ఊడకుండా మౌలిక మౌలిక వసతులు అన్ని రకాల సమస్యలను వెనువెంటనే పూర్తిచేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆయా విద్యాశాఖ అధికారులు అమ్మ ఆదర్శ పాఠశాలలో మహిళా సమస్యలకు సంబంధించిన ఆయా గ్రామాల నుండి ఒకరిని ఎన్నుకొని వారిని అమ్మదర్శ పాఠశాల చైర్మన్గా నియమించి వారి నుండి బ్యాంక్ అకౌంట్ గా మార్చి ప్రభుత్వం నేరుగా నిధులను మాయా అకౌంట్లో వేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది .గత వారం రోజుల నుండి ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన త్వరితగతిన చేపట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు విద్యాధికారులు జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి నిర్వహించి ఆయా పాఠశాలల్లో ఎంతవరకు అమ్మ ఆదర్శ పాఠశాలల సంబంధించిన పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆయా గ్రామాల నుండి చిన్నపాటి కాంట్రాక్టర్లకు ఈ అవకాశం కల్పించి



వారికి నిరుద్యోగ సమస్య లేకుండా ఎవరికి వారి ఆయా గ్రామాలలో తమ తమ పాఠశాలలను సుందరంగా తీసిదిదేందుకు సహకరించాలని ఆయా గ్రామాల వారికి పని చేసే అవకాశం కల్పించారు. ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు కలిసి పాఠశాలలు ప్రారంభం అయ్యేవరకు దాదాపు 90 శాతం పనులు పూర్తి కావాలని ఉన్నతాధికారులు ఆకాంక్షిస్తున్నారు. సెలవులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు తమ పాఠశాల లో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేకంగా పాఠశాలకు వెళ్లి ఆయా కాంట్రాక్టర్లతో సమీక్షలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు దీనిలో సందేహం లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. ఏదేమైనా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం మంచి ఆలోచన చేసిందని కలవురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మాజీ సర్పంచ్ రవి




**కామరెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 25:**

కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన ముదాం కవిత అనే పేషెంట్ కి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించారు. కామారెడ్డి జిల్లా లింగాయపల్లి గ్రామానికి చెందిన దేమే రవి సహకారంతో వారికి కావలసిన రక్తం శనివారం సకాలంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతను పలువురు అభినందించారు.

# కొనుగోళ్ల ప్రక్రియ మంగళవారం వరకు పూర్తి చేయాలి

**బిక్కనూర్ మే 25 సూర్య మెజర్ న్యూస్:**

మిల్లర్లు త్వరగా ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. మండలంలోని సిద్ధిరామేశ్వర రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్, పెద్దమల్లారెడ్డి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు లోడింగ్ పాయింట్లను ఎక్కువగా పెట్టుకొని ప్రతి రోజు పది నుండి 15 లారీల ధాన్యం దించుకోవాలని కోరారు. మిల్లులలో లారీలు వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకొని తిరిగి కేంద్రాలకు పంపించాలని కోరారు.ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్న కొనుగోళ్ల ప్రక్రియ ముగియవచ్చిందని, మరో 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉ ందన్నారు.నేడు 208 లారీలు సమకూర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా 5,012 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు ధాన్యం తరలించామన్నారు.284 కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశామన్నారు. దోమకొండ,బిక్నూర్,బీబీపేట్, సదాశివనగర్, కామారెడ్డి మండలాలలో ధాన్యం ఉందని, కేంద్రాల నిర్వాహకులు హమాలీల సహకారంతో తెల్లవారుజాము నుండే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించి నాలుగు రోజులల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటీ కిష్టయ్య ఉన్నారు .



# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

**మాచారెడ్డి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**

పాల్వంచ మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘం లో మున్నూరు కాపు మండల ప్రతినిధి తోట అనిల్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాల న్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు



# డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి అర్బన్, సూర్య మెజార్ న్యూస్, మే 25 :**

శనివారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక చర్చి కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సెంటర్ ను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంహిందు ప్రియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మర్ వెకేషన్ హాలిడేస్ లో పిల్లలకు ఆహ్లాదమైనటువంటి వాతావరణం కల్పించేందుకు సమ్మర్ వెకేషన్



కొరకు ఎగ్జిబిషన్ తిలకించాలి. కామారెడ్డి పట్టణానికి మధ్యలో ఉన్న సి ఎస్ ఐ చర్చ్ గ్రౌండ్ లో ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేశారు .దీన్ని కామారెడ్డి చుట్టుపక్కల ప్రజలు ఆయా గ్రామాలను వచ్చే ప్రజలు కాకుండా పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని చూసి ఆనందపడే విధంగా ఉందని ప్రతి ఒక్కరు దీని తిలకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాత కృష్ణమూర్తి, పంపర్స్ శ్రీనివాస్ లత కౌన్సిలర్ లడ్డు, జువెలరీ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్లు బీజింగ్ పౌడర్ చల్లిన మున్సిపల్ చైర్మన్..!

**ఎల్లారెడ్డి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీరు అందించే వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీయి అందించే ఫిల్టర్ బెడ్ ను ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శనివారం పరిశీలించి పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్ లో బ్లీచింగ్ పౌడర్ మున్సిపల్ సిబ్బందితో వేశారు. ఫిల్టర్ బెడ్డు ద్వారా వచ్చే తాగునీటి సరఫరా ఎలాంటి వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యగా పట్టణ ప్రజలకు సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండ బీజింగ్ పౌడర్ వేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు పట్టణంలో ఏ వార్డులో కూడా మంచినీటి సమస్య లేకుండా తగినచోట ప్రత్యేక బోర్లు ద్వారా నీటిని అందిస్తున్నామని అన్నారు. పట్టణంలో, ఏ వాడల్లోనైనా నీటి సమస్య ఉంటే ఎమ్మెల్యే అను మతితో బోర్లు వేసి నీటి సమస్య తీర్చడం జరు గుతుందని తెలిపారు ఎక్కడైనా ఇంటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే





వెంటనే ఎమ్మెల్యే అనుమతితో అక్కడ నూతన బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చైర్మన్ కుడుముల సత్యనారాయణ తెలిపారు.